www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 2 ఆగస్టు 2024
5
ఏలూరు

## పట్టిసీమ నుంచి నీటి పంపిణీ నిలిపివేత

**ప్రజాశక్తి - పోలవరం**

పట్టిసీమ ఎత్తిపోతల పథకం నుంచి పోలవరం ప్రాజెక్టు కుడి కాలువకు గోదావరి జలాల విడుదలను నిలిపివేసినట్లు ఆ పథకం డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు పెద్దిరాజు గురువారం సాయంత్రం తెలిపారు. ఈ ఏడాది జూన్ 14 నుంచి ఇప్పటివరకూ 10.3545 టిఎంసిల నీటిని కృష్ణా డెల్టాకు విడుదల చేసినట్లు డిఇ తెలిపారు. కృష్ణా నది వరదల నేపథ్యంలో ప్రకాశం బ్యారేజీలో నీటి నిల్వలు అధికంగా ఉండడం వల్ల ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటి పంపిణీ నిలిపివేసినట్లు తెలిపారు.

డెలివరీ పాయింట్ వద్ద నిలిచిన గోదావరి జలాలు

# ఉచిత ఇసుక ఉత్తిదేనా..!

## చేబ్రోలు స్టాక్ పాయింట్‌లో ఇసుక ఏదీ

### ఆందోళనలో భవన నిర్మాణ కార్మికులు, లబ్ధిదారులు

చేబ్రోలులో నాసిరకం ఇసుక గుట్ట

**ప్రజాశక్తి - ఉంగుటూరు**

ఇసుక ఉచితం అంటూ ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా నూతన పాలసీని గత నెల 8న ప్రకటించినా నేటికీ ఇసుక దొరకడం లేదు. ఇసుక ఉచితమే. ధరే రెట్టింపు అయ్యిందని ఇంటి నిర్మాణాలు చేసే లబ్ధిదారులు, భవన నిర్మాణ కార్మికులు, అనుబంధ కూలీలు పెదవి విరుస్తున్నారు. నూతన ఇసుక పాలసీలో గతానికి ఇప్పటికీ పెద్దగా తేడా లేకపోవడంతో పాటు ఇసుక నిల్వలు సైతం లేకపోవడం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

**అందరికీ అనువైన పాయింట్ చేబ్రోలు**

ఏలూరు జిల్లాలో ఎక్కడా ఓపెన్ ఇసుక రీచ్‌లు లేకపోవడం గత పాలకులు ఉంగుటూరు మండలం చేబ్రోలు, కుక్కునూరు మండలం వింజరం, ఇబ్రహంపేటలో ఉన్న ఈ మూడు స్టాక్ పాయింట్ల నుంచే ఇసుక సరఫరా చేయాలని నూతన ప్రభుత్వం నిర్ణయించింది. చేబ్రోలు పాయింట్ వద్ద గతంలో జేపీ సంస్థ నిర్వహణలో మిగిలిన కొద్దిపాటి ఇసుకే ప్రస్తుతం ఉంది. అదీ కూడా ఇంటి నిర్మాణానికి పనికిరాదు. ఇసుకలో మట్టి, చెత్తా చెదారం కలిసిపోవడంతో పునాదుల పూడుకకు తప్ప ఇక్కడి ఇసుక మిగతా అవసరాలకు పనికిరాకుండా ఉంది.

**ట్రాక్టరు ఇసుక బ్లాకులో రూ. 6 వేలు**

చేబ్రోలు ఇసుక స్టాకు పాయింటు వద్ద టన్ను రూ.538. ఇదే గతంలో అయితే రూ.750 వసూలు చేసేవారు. రవాణా ఛార్జీలతో కలుపుకుంటే 20 టన్నుల కలిగిన ఆరు యూనిట్ల లారీ ఇసుక ధర రూ.18 వేల వరకూ ఉండేది. ఇప్పుడు రూ.538 ధర నిర్ణయించడంతో రవాణా ఛార్జీలతో కలిపి రూ.15 వేలు ఖర్చవుతోంది. అయితే ఇక్కడ స్టాకు లేకపోవడంతో బ్లాకుల్లో కొనాల్సిరావడంతో 6 యూనిట్ల లారీ ఇసుక రూ.18 వేల నుంచి రూ.20 వేల మధ్య ధర పలుకుతోందని నిర్మాణదారులు వాపోతున్నారు.

**పనుల్లేక ఆర్థిక ఇబ్బందుల్లో తాపీ మేస్త్రీలు**

**సీరా అప్పారావు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు**

గతంలో చేబ్రోలులో ఇసుక స్టాక్ పాయింటు ద్వారా అవసరమైన వారికి అందుబాటులో ఉండేది. ఇంటి నిర్మాణదారులు అవసరం మేరకు తెచ్చుకునేవారు. నాలుగు నెలల నుంచి ఇక్కడి స్టాకు పాయింటు వద్ద నిల్వలు లేకపోవడంతో ట్రాక్టరు ఇసుక రూ.6 వేలకు కొనుగోలు చేయాల్సి వస్తోంది. దీంతో పేదలకు ఆర్థిక భారంతో నిర్మాణాలు మందగించాయి. వాటి ప్రభావంతో తాపీ మేస్త్రీలకు అందరికీ పనులు దొరకడం లేదు. ఇళ్లు గడవడం కష్టం మారింది.

**నెలకు రూ. 5 వేలు తాపీ మేస్త్రీలకు సాయం ఇవ్వాలి**

**చిలకంటి కోట భాస్కరరావు, తాపీ మేస్త్రీ, చేబ్రోలు**

నూతన ఇసుక విధానం వల్ల చేబ్రోలులో స్టాకు లేకపోవడంతో చుట్టుపక్కల వందల గ్రామాల్లో ఇంటి నిర్మాణాలు నెమ్మదించాయి. పనులు లేక తాపీవారు పస్తులుంటున్నారు. అలాంటివారికి ప్రభుత్వం నెలకు రూ.5 వేలు ఇచ్చి ఆదుకోవాలి. ఇసుక నిల్వలు నిండుగా ఉంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

**వలస వెళ్లాల్సి వస్తోంది**

**కానుబోయిన సత్యనారాయణ, సెంట్రింగ్ మేస్త్రీ**

ఇంటి నిర్మాణానికి ప్రధాన ముడిసరుకైన ఇసుక అందుబాటులో లేకపోవడంతో అనుబంధ విభాగాలైన సెంట్రింగ్, రాడ్ బెండింగ్, ప్లంబరింగ్, ఎలక్ట్రికల్ వైరింగ్, ఇంటీరియల్ డెకరేటర్స్, వండ్రింగి, పెయింటర్లు ఇలా అనేక రంగాల వారు పనుల్లేక వలసలు వెళ్లాల్సి వస్తోంది. నెలనెలా కిస్తీలు కట్టలేక కొత్తగా అప్పులు దొరక్క ఆర్థికంగా నలిగిపోతున్నాం. ఇసుక యథేచ్ఛగా అందేలా ప్రభుత్వం దృష్టి సారించాలి.

**అధికారులతో మాట్లాడతాం.. ఆందోళన వద్దు**

**ఎంఎల్ఎ పత్సమట్ల ధర్మరాజు**

నూతన ఇసుక నూతన విధానం అమల్లోకి వచ్చినప్పటి నుంచి వర్షాలు, వరదల కారణంగా అధికార యంత్రాంగం పునరావాస, సహాయ కార్యక్రమాల్లో నిమగ్నమయ్యారు. వర్షాలు తగ్గగానే ఇసుకను చేబ్రోలు స్టాకు పాయింట్ నుంచి ఉచితంగా అందించే చర్యలు తీసుకునేలా జిల్లా అధికారులతో మాట్లాడతాను.

ముసునూరు : వృద్ధులకు పింఛను అందజేస్తున్న మంత్రి కొలుసు పార్థసారథి, అధికారులు

# పేదలకు అండగా ఎన్‌టిఆర్ భరోసా

## పింఛన్ల పంపిణీలో మంత్రి కొలుసు పార్థసారథి, కలెక్టర్ వెట్రి సెల్వి

**ప్రజాశక్తి - ముసునూరు**

ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ఇచ్చిన హామీ ప్రకారం ఎన్‌టిఆర్ భరోసా పథకం కింద పింఛను ఒకేసారి వెయ్యి రూపాయలు పెంచి నెలనెలా రూ.నాలుగు వేల అందజేస్తున్నారని రాష్ట్ర గహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. గురువారం జిల్లాలోని నూజివీడు డివిజన్ పరిధిలోని ముసునూరు మండలంలోని కాటేనీపాడు, గోపవరం గ్రామాల్లో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బాధ్యతారహిత పరిపాలన చేసి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారన్నారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం ఐదు ప్రాజెక్టుల్లో మొదట ప్రాధాన్యతగా భావించి మొదటి రెండు సంవత్సరాల్లోనే పూర్తిచేస్తానని చంద్రబాబు నాయుడు మాటిచ్చారన్నారు. మండలంలోని రోడ్లు, డ్రెయినేజీ, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చి అభివృద్ధి బాటలోకి తీసుకెళ్తానన్నారు. విద్యుత్తు శాఖలో బిసిలు, ఎస్‌సిలుగా నమోదు కాబడినట్లు అధిక మొత్తంలో ఎక్కువగా నెలవారీ బిల్లులు రావడంతో విద్యుత్ కనెక్షన్లు కట్‌చేసి ఒకేసారి ఆ మొత్తం కట్టాలని వినియోగదారులపై ఒత్తిడి తీసుకొస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకురాగా, విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడారు. విద్యుత్ కనెక్షన్ కట్ చేయరాదని ఆదేశించారు. గోపవరంలో రెవెన్యూ శాఖలో విఆర్ఒ స్థాయి నుంచి అధిక మొత్తంలో వసూలు చేస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకురాగా ఆ శాఖవారితో మాట్లాడి రైతుల వద్ద నుంచి ఎలాంటి నగదూ వసూలు చేయరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ గాయత్రీరెడ్డి, నూజివీడు రెవెన్యూ డివిజనల్ అధికారి వై.భవానిశంకరి, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ గద్దె రఘుబాబు, కాటేనీ పాడు సర్పంచి గద్దల సుహాసిని మోహన్‌రావు పాల్గొన్నారు.

పింఛను పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెట్రి సెల్వి

**ఏలూరు:** నిరుపేదలకు అండగా ఎన్‌టిఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ పథకం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి తెలిపారు. గురువారం సూర్యోదయానికి ముందే స్థానిక అశోక్ పిల్లర్ రోడ్డులో నివసిస్తున్న పింఛనుదారులకు పింఛన్ సొమ్ము జిల్లా కలెక్టర్ కె.వెట్రి సెల్వి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, కల్లుగీత కార్మికులు, మత్స్యకారులు ఒంటరి మహిళలు, చర్మకారులు, డప్పు కళాకారులు తదితర 11 రకాల లబ్ధిదారులకు పింఛను రూ.మూడు వేల నుంచి రూ.4 వేలకు పెంచిన సొమ్ము గత జులై నుంచి అందజేస్తున్నట్లు తెలిపారు. వికలాంగులకు ఎన్నడూ లేని విధంగా పింఛను రూ.మూడు నుంచి రూ.6000 వరకూ పెంచడం జరిగిందని, అనారోగ్యంతో వీల్ ఛైర్‌కే పరిమితమైన వారికి రూ.5,000 నుంచి రూ.15,000 పింఛన్లు పెంచి పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. కుష్ఠి వ్యాధిగ్రస్తులకు రూ.6000 చొప్పున పింఛను అందజేయడం జరుగుతుందని తెలిపారు. రెండు రోజుల్లో నూరుశాతం పంపిణీ పూర్తిచేసే విధంగా ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ డాక్టర్ విజయరాజు, ఆర్‌డిఒ ఎన్ఎస్‌కె ఖాజావలీ, రాపర్ల ప్రతాప్, రాపర్ల బాలకృష్ణ, బొల్లినేని బుజ్జియ్య, ఉప్పలపాటి గణేష్ డిప్యూటీ తహశీల్దార్ గాయత్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

## డిఎంహెచ్ఒ ఎస్.శర్మిష్ట

### ఇంటర్వ్యూ

**ప్రజాశక్తి - ఏలూరు సిటీ**

వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.శర్మిష్ట తెలిపారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సేవలపై ప్రజాశక్తి నిర్వహించిన ఇంటర్వ్యూలో డిఎంహెచ్ఒ పలు విషయాలు వివరించారు.

**ప్రశ్న : జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల్లో వరద ముంపునకు గురైన ప్రాంతాల్లో అంటూవ్యాధులు ప్రబలకుండా ఏ విధమైన చర్యలు తీసుకుంటున్నారు?**

ఏజెన్సీ ప్రాంతాల్లో కుక్కునూరు, వేలేరుపాడు మండలాలు ఎక్కువగా వరద ముంపునకు గురయ్యే ప్రాంతాలు. ప్రతిచోటా 28 క్యాంపులు ఏర్పాటు చేశాం. బోట్ల ద్వారా వెళ్లి వైద్య సదుపాయాన్ని అందిస్తున్నాం. బేస్ క్యాంపులు దాచారంలో-1, కుక్కునూరులో -2 దగ్గర 1, వేలేరుపాడు పిహెచ్‌సిలో-1, శివకాశీపురంలో స్కూల్లో 1, మెడేపల్లిలో -1 ఉన్నాయి. ఈ క్యాంపుల్లో డాక్టర్లు 24 గంటలు మూడు షిఫ్టుల్లో అందుబాటులో ఉంటున్నారు. ప్రతి క్యాంపు వద్దా కుక్కకాటు ముందు, స్నేక్ బైట్‌కు మందు అందుబాటులో ఉంది. గత సంవత్సరంలో ఈ సమయానికి 25 స్నేక్ బైట్స్ కేసులు నమోదయ్యాయి. ఈ సంవత్సరం ఒక స్నేక్ బైట్ కేసు కూడా నమోదు కాలేదు. ఎందుకంటే మలాథియన్ డస్ట్ అనేది మలేరియా డిపార్ట్మెంట్ వారి ద్వారా వస్తుంది. ఆ పౌడర్‌ను క్యాంపు చుట్టూ ఇళ్ల పరిసర ప్రాంతాల చుట్టూ చిమ్మడం వల్ల ఆ వాసనకు పాములు దగ్గరకు రావు. నీరు ఉన్నంత సేపూ అంటురోగాలు ప్రబలకుండా క్లోరిన్ టాబ్లెట్లు ట్యాంకర్ల ద్వారాను వాటర్ ప్యాకెట్ల ద్వారాను అందిస్తున్నారు. పారిశుధ్యం కూడా అక్కడ ఉన్న డిపిఒ, పంచాయతీరాజ్ వారు బాగా చేస్తున్నారు. జంగారెడ్డిగూడెంలో కూడా మలేరియా కేసు ఉంచడం లేదు. ఎందుకంటే అక్కడ గర్భిణులు 40 మంది ఉన్నారు. నీరు ఉన్నంతవరకూ ఎటువంటి వ్యాధులూ రావు, నీరు తగ్గిపోయిన తర్వాత వ్యాధులు రావడం మొదలవుతుంది. ఇంకా శ్రద్ధగా ప్రజలకు సర్వీస్ అందిస్తాం.

**ప్రశ్న : గర్భిణులు, చిన్నపిల్లలకు సీజనల్ వ్యాధులు రాకుండా ఏ రకమైన చర్యలు తీసుకుంటున్నారు?**

గర్భిణులకు ఎటువంటి వ్యాధులూ రావు. వారిని ముందు నుంచీ జాగ్రత్తగా చూసుకుంటున్నాం. చంటి పిల్లలకు యాంటీ డయేరియల్ డిసీజ్ చేస్తున్నాం. చిన్నపిల్లల్లో, అండర్‌పై ఉన్న దగ్గర రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పెడుతున్నాం. రాత్రి సమయంలో పిల్లలకు విరోచనాలైతే నీరసపడకుండా ఒక ఓఆర్ఎస్ ప్యాకెట్‌ను లీటర్ నీళ్లలో కలిపి తాగించడం వల్ల నీరసం తగ్గుతుంది. జిల్లాలో నీటి పరీక్షలు చేస్తున్నాం.

**ప్రశ్న : కరోనా తర్వాత వ్యాక్సిన్ తీసుకున్న వారిలో గుండె సంబంధిత వ్యాధులు ఎక్కువగా వస్తున్నాయని ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు? నిజమేనా?**

కరోనా వల్లే గుండె సంబంధిత వ్యాధులు వస్తున్నాయని కూడా అనొచ్చు. వ్యాక్సిన్ వల్లే వచ్చిందని అనుకోవద్దు. కరోనా వైరస్‌లో ఉన్న లక్షణం ఏంటంటే ఇమ్యునో కాంప్లెక్స్ ఏవైతే ఫామ్ అవుతాయో, వాటి వల్ల గుండెలోని రక్తనాళాలు, స్ట్రైకింగ్ మజిల్ కాంప్లెక్స్‌లో ఇబ్బంది వచ్చినప్పుడు ఒక్కసారిగా గుండె ఆగిపోవచ్చు. వ్యాక్సిన్‌పై ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దు. ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లను మార్చుకోవాలి. వాక్సిన్ వల్ల గుండెపోటు వస్తుందనడం కేవలం అపోహ మాత్రమే.

**ప్రశ్న : ఇటీవల కాలంలో కేన్సర్ బాగా పెరిగిపోతోందని అంటున్నారు, జిల్లాలో ఇప్పటి వరకూ ఎన్ని కేసులు నమోదయ్యాయి?**

కేన్సర్ ముందుగా గుర్తించడం ఇప్పుడు ఒక టాస్క్‌లా మారింది. ముఖ్యంగా ఓరల్ కేన్సర్, సర్వైకల్ కేన్సర్, బ్రెస్ట్ కేన్సర్ వీటికి ఫీల్డ్ లెవల్లో త్వరగా ఎలా డయాగ్నస్ చేయాలి. ఓరల్ కేన్సర్ పొగాకు ఉత్పత్తుల వల్ల వస్తుంది. కేన్సర్ శరీరంలో త్వరగా పాకేస్తుంది. బ్రెస్ట్ కేన్సర్ గురించి అనుమానం ఉంటే వెంటనే గైనకాలజిస్టును సంప్రదించాలి.

**ప్రశ్న : గతంలో ఏలూరు జిల్లాలో డెంగీ కేసులు బాగా నమోదు అయ్యాయి. ఈ సారి డెంగీ నివారణకు ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?**

గత సంవత్సరం కంటే ఈసారి డెంగీ కేసులు తక్కువగానే ఉన్నాయి. జనవరి నుంచి జులై వరకు 104 కేసులు నమోదయ్యాయి. ఈ వారంలో 12 కేసులు నమోదయ్యాయి. వాటిపై ఎక్కువ శ్రద్ధ తీసుకున్నారు. ఏలూరు అర్బన్‌లో తక్కువ కేసులు నమోదయ్యాయి. చాట్రాయి, వట్లూరులో కూడా తక్కువగా నమోదయ్యాయి.

**ప్రశ్న : ప్రసూతి హాస్పిటల్‌లో కాన్పులు ఎక్కువగా ఆపరేషన్ ద్వారా జరుగుతున్నాయనిఅంటున్నారు. వాటిని నియంత్రించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటున్నారు?**

కాన్పులు ఆపరేషన్ ద్వారా చేసే హాస్పిటల్స్‌కు నోటీసులు ఇచ్చాం. రెండు నెలల క్రితం అందరికీ షోకాజ్ నోటీసులు ఇచ్చి, కొంతమందికి సీజ్ చేస్తామని చెప్పాం. గతంలో ఆపరేషన్లు 67 శాతం జరిగేవి. ప్రస్తుతం 57 పర్సంటేజ్‌కు తగ్గించాం. ప్రతి నెలా 10 శాతం తగ్గుదల చూపిస్తామని అగ్రిమెంట్ రూపంలో వారు చెప్పారు. ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా చేస్తే చర్యలు తీసుకుంటాను.

# రూ.18 కోట్లతో నూజివీడు మామిడి మార్కెట్

## రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారధి

**ప్రజాశక్తి - నూజివీడు టౌన్**

రూ.18 కోట్లతో నూజివీడు మామిడి మార్కెట్‌ను పూర్తిస్థాయి మౌలిక సదుపాయాలతో అందుబాటులోకి తీసుకొస్తామని రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి చెప్పారు. మామిడి మార్కెట్‌ను అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డుకు అనుసంధానం చేస్తామని చెప్పారు. మార్కెట్ యార్డులో ట్రేడర్స్, మార్కెటింక్ సిబ్బందితో గురువారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మార్కెటింగ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లేశ్వరరావుతో ప్లాన్ ఆఫ్ యాక్షన్, అంచనా విలువ యార్డు డ్రాయింగ్ మ్యాప్ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సుమారు 41 వేల మీటర్ల సువిశాలమైన మార్కెటింగ్ యార్డులో రెండు షెడ్డులు, మామిడి రైతులకు సదుపాయాల కోసం 70 షాపులు, లారీ కాట, సీసీ రోడ్లు, నూజివీడు మామిడి మార్కెటింగ్ కావాల్సిన అన్ని మౌలిక సదుపాయలను రానున్న మామిడి సీజన్‌కి కల్పిస్తామన్నారు. దీంతో నూజివీడు మామిడికి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి, రైతులకు ఆర్థిక ఎదుగుదల మెరుగుపడుతుందని తెలిపారు. ఈ యార్డు ద్వారా నూజివీడు పట్టణ వాసులకు ఉద్యోగ అవకాశాలు వస్తాయన్నారు. ఈ ప్రాంతంలో ఎంతో మంది పని చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. నూజివీడుకు ఆదాయం పెరిగి అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు. రైతుల వాహనాల పార్కింగుకు ప్రత్యేక స్థలం కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గతంలో నున్న మార్కెట్‌కి తీసుకెళ్లే రైతులు, ట్రేడర్స్ వచ్చే సీజన్ నుంచి నూజివీడు యార్డుకు మామిడి తరలించి ఇక్కడే కొనుగోలు, అమ్మకాలు నిర్వహించి మార్కెట్, నూజివీడు అభివృద్ధికి సహకరించాలని సూచించారు. వచ్చే సీజన్‌లో మామిడి మార్కెటింగ్ ఇక్కడి నుంచే ప్రారంభిస్తే మరిన్ని గ్రాంట్లు తెచ్చి మరింత అభివృద్ధి చేసే బాధ్యత తనది అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ సెక్రటరి యు.మహాలక్ష్మి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ మల్లేశ్వరరావు, ఎఇ శ్రీనివాస్, ట్రేడర్స్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు.



డ్రాయింగ్ మ్యాప్ పరిశీలిస్తున్న మంత్రి పార్థసారధి

# కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి

## సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్‌విడి.ప్రసాద్

**ప్రజాశక్తి - జీలుగుమిల్లి**

కేంద్రంలో మూడోసారి అధికారంలోకొచ్చిన మోడీ ప్రభుత్వం కార్మికులకు మరింత హాని చేసే విధానాలు అమలు చేస్తుందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డివిఎన్‌విడి.ప్రసాద్ విమర్శించారు. వివిధ రంగాల్లో ఉన్న కార్మికులంతా ఐక్య ఉద్యమాలతో మోడీ కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. మదర్ థెరిస్సా భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు అనుబంధం ఐదో వార్షికోత్సవం ములగలంపల్లిలో గురువారం నిర్వహించారు. మొదట భవన నిర్మాణ కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డివిఎన్‌విడి.ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో భవన నిర్మాణ కార్మికులకు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. భవన నిర్మాణ కార్మికులకు మేలు చేసే సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బడా బాబుల వద్ద సెస్ ఎందుకు వసూలు చేయడం లేదని నిలదీశారు. సామాన్యుల దగ్గర వసూలు చేసినట్టు బడాబాబుల దగ్గర కూడా సెస్ వసూలు చేస్తే భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వంపై ఆధారపడకుండానే నిధులు సమకూరి సంక్షేమ పథకాలు అమలు చేయొచ్చన్నారు. భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నారపల్లి రమణరావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు హాని చేసే జిఒ 12, 14 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కార్మికుడు హక్కుల రక్షణ కోసం జరిగే ఉద్యమాల్లో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. ఏ ప్రభుత్వాలు వచ్చినా భవన నిర్మాణ కార్మికులను మోసగిస్తున్నాయని, వారి హక్కులను చట్టాలను అమలు చేయడం లేదన్నారు. సంక్షేమ బోర్డును అమలు చేసి కార్మికులకు పథకాలు అమలు చేయాలని కోరారు. కూటమి ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ఇప్పటికే రాష్ట్రంలో 134 మంది ఎంఎల్‌ఎలకు సమస్యలు వినతిపత్రాలు అందించారని తెలిపారు. సమస్యల పరిష్కారంపై నిర్లక్ష్యం చేస్తే ఉద్యమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు జిల్లా నాయకులు నాగమణి మాట్లాడుతూ ములగలంపల్లి భవన నిర్మాణ కార్మికులు మండలంలో ఆదర్శంగా ఎదగాలని, సమస్యల పరిష్కార ఉద్యమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. అనేక రంగాల్లో పనిచేస్తున్న కార్మికులను సిఐటియులో సభ్యులుగా చేర్చేందుకు సంఘం విస్తరణకు కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభలో సిఐటియు జిల్లా నాయకులు సుభాషిని, సిఐటియు మండల కార్యదర్శి చిట్టిబొమ్మ కొండలరావు, రాంబాబు, సిరిబత్తుల సీతారామయ్య, ఊడ రమణ, భవన నిర్మాణ కార్మికులు షేక్ మీర్, మిరియాల వెంకటేశ్వర్లు, పఠాన్ మీరా ఖాన్, షంషేర్ రమేష్, దుర్గారావు పాల్గొన్నారు.

ప్రదర్శన చేస్తున్న సిఐటియు నాయకులు

# వర్షానికి నీట మునిగిన వరి పొలాలు

చాట్రాయి : నీటమునిగిన వరి పొలాలు

**ప్రజాశక్తి - చాట్రాయి**

మండలంలో పలు చోట్ల బుధవారం రాత్రి కురిసిన వర్షానికి ఆరుగొలను పేట, చాట్రాయి గ్రామాల్లో వరి పొలాలు నీట మునిగాయి. వరి నాట్లు వేసి నెల రోజులు గడిచిన తర్వాత వరి పైరు ఎదుగుతున్న సమయంలో కురిసిన ఎడతెరిపిలేని వర్షానికి చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వరద నీరు ఆరు గొలను పేట నుంచి చాట్రాయి వెళ్లే ప్రధాన రహదారికి మధ్యలో ఉప్పు వాగు ద్వారా ప్రవహిస్తుంది. ఆరుగొలను పేట గ్రామానికి చెందిన పేదలు మోనూరి భాస్కరరావు, బొల్లికొండ కోనయ్య, చాట్ల లక్ష్మయ్యలకు చెందిన ఐదు ఎకరాల వరిపై వరద నీరు ప్రవహిస్తుంది. చాట్రాయిలోని పోలవరం వెళ్లే రోడ్డు పక్కన ఉన్న చాట్రాయి గ్రామానికి చెందిన కోట జోషికి చెందిన వరి పైరు కొట్టుకుపోయింది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

**రోడ్డుపై వర్షపునీరు.. వాహనదారుల అవస్థలు**

**టి.నరసాపురం :** సొసైటీ వద్ద రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీటితో వాహనదారులు అవస్థలు పడుతున్నారు. టి.నరసాపురంలో గురువారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరదనీరు అధికంగా చేరడంతో వంతెన లేకపోవడంతో టి.నరసాపురం సొసైటీ, యూనియన్ బ్యాంకుల సెంటర్‌లో ఆర్‌అండ్‌బి రోడ్డుపై నీటి ప్రవాహం ఉధృతంగా ప్రవహించింది. దీంతో ప్రధాన రోడ్డు కావడంతో వాహనదారులు నీటి ప్రవాహంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం పడిన ప్రతిసారి ఇదే దుస్థితి నెలకొంటుందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నారు.

టి.నరసాపురం : జలమయమైన రహదారి

## విద్యారంగంలో సమస్యలను పరిష్కరించాలి

**ప్రజాశక్తి - జీలుగుమిల్లి**

విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కారం చూపాలని యుటిఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అల్లాడి రాజు కోరారు. ఈ మేరకు ఎంఇఒ కె.శ్రీనివాస్, ఎంపిడిఒ కెఎం.మంగతాయారు, తహశీల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ రమణలకు గురువారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా అల్లాడి రాజు మాట్లాడుతూ పాఠశాల వ్యవస్థలో ఇబ్బందులను అధికమించడానికి తక్షణ చర్యలు చేపట్టాలన్నారు. జిఒ 117ను రద్దు చేయాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రంప వెంకటేశ్వరరావు, చెన్నారావు, పోశమ్మ, సోమేశ్వరరావు, భవానిశంకర్ పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న యుటిఎఫ్ నేతలు

## 8న ప్రభుత్వ పాఠశాలల్లో ఎస్‌ఎంసి ఎన్నికలు

**ప్రజాశక్తి - టి.నరసాపురం**

మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఈ నెల ఎనిమిదో తేదీన స్కూల్ మేనేజ్‌మెంట్ ఛైర్మన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు ఎంఇఒ-1 టి.రామ్మూర్తి తెలిపారు. మండలంలో మొత్తం 60 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయన్నారు. ఈ పాఠశాలలకు సంబంధించి ఒకటి నుంచి పదో తరగతి చదివే విద్యార్థుల తల్లిదండ్రులకు కమిటీ ఎన్నికలు నిర్వహిస్తామని, ఎన్నికల్లో ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను విద్యార్థుల తల్లిదండ్రులు ఓటింగ్ ద్వారా ఎన్నుకుంటారన్నారు. ప్రతి తరగతిలో ముగ్గురు కమిటీ మెంబర్లు ఉంటారని, వారిలో ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి సామాజిక తరగతులకు చెందిన విద్యార్థులు తల్లిదండ్రులు పోటీ చేయాలని, ప్రతి తరగతిలో ముగ్గురు కమిటీల్లో ఇద్దరు మహిళలు తప్పనిసరిగా ఉండాలని చెప్పారు. ఈ నెల ఐదో తేదీన ఆయా పాఠశాలల్లో ఓటర్ లిస్టు ప్రదర్శన ఉంటుందని, ఓటర్ లిస్టులో తప్పొప్పులు ఉంటే సవరించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎనిమిదో తేదీన ఉదయం ఏడు గంటల నుంచి ఎన్నికలు జరుగుతాయని, ఎన్నికలకు ఎటువంటి రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన తెలిపారు.

## బాలికల హాస్టల్ వార్డెన్‌గా హిమబిందు

ప్రజాశక్తి - ముసునూరు

ముసునూరు సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ వార్డెన్‌గా నూతనంగా ఎ.హిమబిందు నియమితులయ్యారు. నూజివీడు బాలికల హాస్టల్ వార్డెన్ వెంకటరమణ ఇప్పటివరకు ముసునూరు సాంఘిక సంక్షేమ బాలికల హాస్టల్ ఇన్‌ఛార్జి వార్డెన్‌గా ఉన్నారు. ఇప్పుడు హిమబిందు వార్డెన్‌గా నియమితులయ్యారు.

## ప్రగతిపురం కాలనీకి ఆర్‌టిసి బస్సు

ప్రజాశక్తి - చింతలపూడి

లింగపాలెం మండలం అయ్యప్పరాజుగూడెం గ్రామం శివారు ప్రగతిపురం కాలనీకి ఆర్‌టిసి బస్సును ఏర్పాటు చేశారు. ఇచ్చిన హామీ నెరవేర్చిన ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్‌కు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. టిడిపి గ్రామ నాయకులు మేకలోరి ప్రసాద్, సూసాని సాంబశివరావు (చిన్ని), అయ్యప్పరాజు గూడెం, ప్రగతిపురం టిడిపి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## పలుచోట్ల 'మీకోసం-మీచింతమనేని'

ప్రజాశక్తి - దెందులూరు

గ్రామాల్లో ఎక్కడ చూసినా గత వైసిపి నాయకులు తప్పుడు బిల్లులతో, తప్పుడు సర్టిఫికెట్లతో రూ.కోట్ల ప్రజాధనం దోచేశారని, అటువంటి అక్రమార్కులను సహించేది లేదని, ప్రతిఒక్కరిపై చర్యలు చేపట్టి ప్రజా ధనాన్ని తిరిగి జమ చేస్తామని దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ చెప్పారు. మీ కోసం - మీ చింతమనేని" కార్యక్రమంలో భాగంగా గురువారం ఉదయం ఏలూరు రూరల్ మండలంలోని కోటేశ్వర దుర్గాపురం, మొండికోట, గుడివాకలంక గ్రామాల్లో స్థానిక సమస్యలు, అధికారులతో కలిసి దెందులూరు ఎంఎల్‌ఎ చింతమనేని ప్రభాకర్ పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లోని పింఛన్ లబ్ధిదారులకు వారి ఇంటివద్దకే వెళ్లి పింఛన్లు అందించారు. అనంతరం ప్రజలు వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి - చింతలపూడి

ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన కుటుంబాన్ని ఆదుకుంటానని చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్‌కుమార్ హామీ ఇచ్చారు. మండలంలోని శంకుచక్రాపురం గ్రామానికి చెందిన పింగుల హరీష్ ఇల్లు ప్రమాదవశాత్తూ దగ్ధం అవ్వడంతో ఎంఎల్‌ఎ గురువారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. రూ.ఐదు వేలు ఆర్థిక సహాయం చేశారు. టిడిపి కూటమి ప్రగడవరం కార్యకర్తలు ఆర్థిక సాయం చేశారు.

## గిరిజన వసతి గృహాలకు మరమ్మతులు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని గిరిజన గురుకుల, ఆశ్రమ వసతి గృహాల్లో మరమ్మతులు చేసేందుకు ప్రతిపాదనలు తీసుకున్నట్లు ఐటిడిఎ ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎస్.జోనాథన్ తెలిపారు. మండలంలోని అంకన్నగూడెం, జీలుగుమిల్లి, మడకంవారి గూడెం, బర్రింకలపాడులోని గిరిజన వసతి గృహాలను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయా వసతి గృహాల్లోని చేతి పంపులు, కిచెన్ షెడ్, స్లాబ్, పాత భవనాలకు సంబంధించి కొలతలు తీసుకొని మరమ్మతుల కోసం ప్రభుత్వానికి నివేదిక పంపనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ ఎఇ హేమంత్, హెచ్ఎం రాజు, హాస్టల్ వార్డెన్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులుగా గోపాల్

ప్రజాశక్తి - దెందులూరు

రాష్ట్ర గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా శ్రీవాకారామ్ గోపాల్ గౌడ్ పేరును రాష్ట్ర గౌడ సంఘం ప్రస్తుత అధ్యక్షులు అశోక్ గౌడ్ ప్రతిపాదించినట్లు తెలిపారు. బుధవారం గుంటూరులో రాష్ట్ర రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన సందర్భంగా వివిధ జిల్లాల నుంచి వచ్చినటువంటి గౌడ్ సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, రాష్ట్ర గౌడ నాయకులు ఈ నిర్ణయాన్ని ఏకగ్రీవంగా ఆమోదించారు. దీంతో రెవెన్యూ మంత్రి అనగాని సత్యం వరప్రసాద్ నూతన అధ్యక్షులు వాకారాం గోపాల్ గౌడ్‌ని శాలువాతో సత్కరించారు. అనంతరం రెవెన్యూ శాఖ మంత్రిని ప్రస్తుత గౌడ్ సంఘం అధ్యక్షులు చలమాల అశోక్ గౌడ్‌తోపాటు ముఖ్య నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## కువైట్‌లో మహిళను స్వగ్రామానికి తీసుకొస్తా

### పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు

ప్రజాశక్తి - బుట్టాయగూడెం

మండలంలోని మర్లగూడెం గ్రామానికి చెందిన మహిళ సంకురమ్మ కువైట్‌లో ఇబ్బందులు పడుతున్నట్లు ఓ వీడియో ద్వారా తెలిపింది. ఎలాగైనా తిరిగి స్వగ్రామానికి వచ్చేలా చూడాలని కోరింది. ఆ వీడియో చూసిన పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు స్పందించి బాధిత మహిళ కుటుంబంతో వీడియో కాల్‌లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుతో మాట్లాడి సంకురమ్మను స్వగ్రామానికి తీసుకొస్తానని ఆయన హామీ ఇచ్చారు.

## కాపు సంక్షేమ అసెంబ్లీ అధ్యక్షునిగా మల్లికార్జునరావు

ప్రజాశక్తి - చింతలపూడి

కాపు సంక్షేమ చింతలపూడి అసెంబ్లీ అధ్యక్షునిగా చీదరాల మల్లికార్జునరావు ఎన్నికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీరాములు ఉత్తర్వులు జారీ చేసినట్లు మల్లికార్జునరావు తెలిపారు. సంస్థ సిద్ధాంతాల ప్రకారం కాపుల ఐక్యత, సంక్షేమానికి కృషి చేస్తానని ఆయన తెలిపారు.

## బస్‌షెల్టర్ ఏర్పాటుకు చర్యలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

జీలుగుమిల్లి ప్రధాన సెంటర్‌లో నూతన బస్ షెల్టర్ ఏర్పాటు చేయనున్నట్లు పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు తెలిపారు. సెంటర్‌లో పాత బస్‌షెల్టర్‌ను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బస్ షెల్టర్ ఏర్పాటుకు కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేసి నిర్మాణాన్ని త్వరిత గతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆర్‌టిసి ఎక్స్‌ప్రెస్ సర్వీసులు ఆపడంలేదని పలువురు ఫిర్యాదు చేయడంతో ఆర్‌టిసి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. ఆయనతో పాటు జనసేన కార్యదర్శి జి.రవికుమార్, మండలాధ్యక్షులు పి.రాము, మధు, శ్రీను సాయి, అనిల్ ఉన్నారు.

## నేరాలు - ఘోరాలు

## ఖాతాలో పోగొట్టుకున్న సొమ్ము వెనక్కి

### సైబర్ పోలీసులకు బాధితుడు కృతజ్ఞతలు

ప్రజాశక్తి - దెందులూరు

సైబర్ నేరగాళ్ల వలలో చిక్కి తన ఖాతాలో ఉన్న సొమ్మును పోగొట్టుకున్న వ్యక్తికి ఏలూరు జిల్లా సైబర్ పోలీసు విభాగం తిరిగి తను పోగొట్టుకున్న సొమ్మును అతని ఖాతాకు రప్పించారు. పెదవేగి మండలం కవ్వకుంట గ్రామానికి చెందిన ఉమా మహేశ్వరరావుకు ఏలూరు స్టేట్ బ్యాంక్‌లో ఖాతా ఉంది. ఆ ఖాతా నుంచి ఆధార్ కార్డు అథెంటికేషన్ ద్వారా అతనికి తెలియకుండా రూ.30 వేలు గుర్తు తెలియని వ్యక్తులు డ్రా చేసినట్లు తెలిసింది. వెంటనే అతను సెంట్రల్ సైబర్ సెల్ నెంబర్ 1930కి ఫిర్యాదు చేశారు. వారి సలహా మేరకు ఏలూరు జిల్లా సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ వారిని సంప్రదించగా ఎస్‌పి పర్యవేక్షణలో సంబంధిత బ్యాంకు వారి ద్వారా అతని రూ.30 వేలు ఖాతాకు తిరిగి రప్పించారు. ఎస్‌పికి ఉమామహేశ్వరావు కృతజ్ఞతలు తెలిపారు.

## వేలం పాటలో అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు

ప్రజాశక్తి - మండవల్లి

పంచాయతీ కార్యదర్శి విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ రామచంద్రరావు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని ఉనికిలి గ్రామపంచాయతీ కార్యదర్శిగా సజ్జ వెంకట రాధిక విధులు పని చేస్తున్నారు. బుధవారం పంచాయతీ చెరువు వేలం పాటను సచివాలయంలో నిర్వహిస్తున్న సమయంలో గ్రామానికి చెందిన కలంకూరి వెంకటరత్నం అనే వ్యక్తి పంచాయతీ చెరువుల పాట విషయంలో సెక్రెటరీ విధులకు ఆటకు కలిగించడమే కాకుండా గొడవకు దిగి అవమానకరంగా ప్రవర్తించడమే ఆపేందుకు ప్రయత్నించిన విఆర్ఓ శ్రీనివాసరావును కొట్టి గాయపరిచి, మహిళా పోలీస్ బ్యాగ్ లాక్కుని అందులోని వస్తువులన్నీ బయటకు తీసి ధ్వంసం చేయడంతో పోలీసులకు సమాచారం ఇచ్చారు. దీంతో సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వెంకటరత్నంను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారించి వెంకటరత్నాన్ని గురువారం కోర్టుకు తరలించగా అతనికి రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

# పింఛన్ల సొమ్ము సద్వినియోగం చేసుకోండి

### పలుచోట్ల పెన్షన్ల పంపిణీ

ప్రజాశక్తి - భీమడోలు

పారిశుధ్య పరిరక్షణతో పాటు, గ్రామపంచాయతీకి అదనపు ఆదాయ వనరుగా మారిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రం సేవలను వినియోగించుకోవాలని, ఈ మేరకు ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ కె.వెట్రిసెల్వి కోరారు. ఎన్‌టిఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాస్థాయిలో ఉంగుటూరు నియోజకవర్గ పరిధిలో కలెక్టర్ గురువారం ప్రారంభించారు. దీనిలో భాగంగా మండల కేంద్రమైన భీమడోలు, పాతూరు, గుండుగొలను గ్రామాల్లో పర్యటించి పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజుతో కలిసి ప్రారంభించారు. టిడిపి ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు భీమడోలులో ప్రారంభమైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. తన పర్యటనలో భాగంగా కలెక్టర్ కొందరు విద్యార్థులతో వారి విద్యాభ్యాసం కొనసాగుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ప్రజలతో మమేకమై ప్రభుత్వ పథకాలు వారికి అందుతున్న తీరు పట్ల ఆరా తీశారు. భీమడోలు లోని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం పలు గ్రామాల్లో సమస్యలను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ విజయరాజుతో పాటు పలువురు జిల్లాస్థాయి డివిజనల్ స్థాయి అధికారులు కూటమికి చెందిన వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

**వంతెన నిర్మాణాన్ని పరిశీలించిన ఎంఎల్‌ఎ ధర్మరాజు**

ఉంగుటూరు ఎంఎల్‌ఎ పి.ధర్మరాజు ఏలూరు కాలువపై నిర్మాణం జరుగుతున్న వంతెన పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు సిరిబత్తిన కొండబాబు, ఎం.కాశీబాబు వంతెన నిర్మాణం త్వరితగతిన పూర్తికాని కారణంగా గ్రామస్తులతో పాటు కొల్లేరు ప్రాంత గ్రామాలకు చెందిన ప్రజలు పడుతున్న ఇబ్బందులు గురించి వివరించారు. ఈ నేపథ్యంలో వారి చొరవతో రాకపోకలకు అనువుగా కాలువ గట్టును అభివృద్ధి

భీమడోలులో...

పరిచిన కార్యక్రమం గురించి వివరించారు. ఈ సందర్భంగా ఉంగుటూరు ఎంఎల్‌ఎ మాట్లాడుతూ వంతెన నిర్మాణం 70 శాతం పూర్తయిందని మిగిలిన నిర్మాణం త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గుండుగొలను కేంద్రంగా పనిచేస్తున్న సమగ్ర రక్షిత మంచినీటి పథకం ద్వారా మండలంలోని కొల్లేరు ప్రాంత గ్రామాలకు తాగునీటి సరఫరా ఇబ్బంది లేకుండా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**ఉంగుటూరు :** కలెక్టర్ వెట్రిసెల్వి, ఉంగుటూరు ఎంఎల్‌ఎ పత్సమట్ల ధర్మరాజు గురువారం ఉంగుటూరులో ఇంటివద్దే పెన్షన్లు పంపిణీ చేశారు. ఉదయం ఆరు గంటలకే ఎంఎల్‌ఎ పలువురికి పెన్షన్లు పంపిణీ చేయగా కలెక్టర్ వచ్చాక పలువురు లబ్ధిదారులకు ఆమెతో కలిసి అందించారు. డిఆర్‌డిఎ పీడీ విజయరాజు, ఏలూరు ఆర్‌డిఒ ఖాజావలీ, ఎంపిడిఒ శర్మ, ఇన్‌ఛార్జి తహశీల్దారు బొడ్డేపల్లి దుర్గాప్రసాద్, సర్పంచి బండారు సింధు, పంచాయతీ కార్యదర్శి గిరి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

**కొయ్యలగూడెం :** మండలంలోని బయ్యన్నగూడెంలో లబ్ధిదారులకు ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను చింతలపూడి నియోజకవర్గ పరిశీలకులు, ఎఎంసి మాజీ ఛైర్మన్ పారేపల్లి రామారావు అందించారు. ఈ కార్యక్రమంలో పారేపల్లి బుజ్జిబాబు, గండికోట పరమేశు, టెక్కం సీతారాములు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**చింతలపూడి :** మండలంలో 97.3 శాతం పెన్షన్లు పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ చిన్న రాట్నాలు తెలిపారు. మండలంలోని నామవరంలో టిడిపి నాయకులు గోపి ఆధ్వర్యంలో పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి కూటమి ఆధ్వర్యంలో అమరావతి రాజధాని పూర్వవైభవంగా చింతలపూడి ఎత్తిపోతల పథకం, పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తవుతుందని చెప్పారు.

**కామవరపుకోట :** మండలంలోని ఉప్పలపాడు, వీరిశెట్టిగూడెం, తడికలపూడి గ్రామపంచాయతీల్లో టిడిపి మండలాధ్యక్షులు కిలారు సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో చింతలపూడి ఎంఎల్‌ఎ సొంగా రోషన్ పాల్గొన్నారు. తొలుత ఉప్పలపాడు గొల్లగూడెంలో ప్రపంచ స్కౌట్స్ అండ్ గైడ్స్ దినోత్సవం సందర్భంగా రావికంపాడు


చింతలపూడిలో...

స్కూల్ విద్యార్థులచే గౌరవ వందన స్వీకరించారు.

**జీలుగుమిల్లి :** మండలం వ్యాప్తంగా 4308 పెన్షన్లకు 4050 గురువారం సచివాలయ సిబ్బందితో కలిసి పంపిణీ చేసినట్లు ఎంపిడిఒ కెఎం.మంగతాయారు తెలిపారు. తాటియాకులగూడెం పంచాయతీ బర్రింకలపాడు గ్రామంలో పోలవరం ఎంఎల్‌ఎ చిర్రి బాలరాజు చేతుల మీదుగా పలువురికి పెన్షన్లు పంపిణీ చేశారు. మండలం మొత్తమ్మీద 98 శాతం పూర్తయినట్లు ఆమె తెలిపారు.

**జంగారెడ్డిగూడెం టౌన్ :** మండలంలోని చక్రదేవరపల్లిలో సర్పంచి, టిడిపి మండలాధ్యక్షుడు సత్యనారాయణ గురువారం లబ్ధిదారులకు పెన్షను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం పింఛన్లు పెంచిన ఘనత టిడిపి కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

## ఇన్‌ఛార్జి కమిషనర్‌గా చంద్రశేఖర్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - ఏలూరు సిటీ

ఏలూరు నగర మున్సిపల్ కార్పొరేషన్ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ కార్యాలయంలోని పలువురు అధికారులు కమిషనర్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి చంటి, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు ఆదేశాల మేరకు నగర అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. నగరంలోని ప్రధాన సమస్యలను తెలుసుకొని పరిష్కారం కోసం కృషి చేస్తానని చెప్పారు.

## ముంపు బాధితులకు వంట పాత్రలు అందజేత

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన వైసిపి నాయకులు, పోలవరం నియోజకవర్గ పరిశీలకులు గురునాధరావు పెదవాగు ప్రాజెక్టు వరద వల్ల ముంపునకు గురైన వేలూరుపాడు మండలం అల్లూరు నగర్ వాసులకు వంట పాత్రలు అందించారు. సుమారు 93 కుటుంబాలకు వంట పాత్రలు ఇచ్చారు. ఈ సందర్భంగా గురునాధరావు మాట్లాడుతూ అల్లూరు నగర్ వాసులకు ప్రభుత్వం తక్షణ సహాయం కింద రూ.25 వేల ఆర్థిక సాయం అందించాలని, మేడేపల్లి వద్ద పక్కా ఇల్లు నిర్మించాలని డిమాండ్ చేశారు.

## రోగులకు పండ్లు పంపిణీ

ప్రజాశక్తి - ముదినేపల్లి

ముదినేపల్లికి చెందిన సారేపల్లి కృష్ణ ప్రథమ వర్ధంతి సందర్భంగా గుడివాడ టైమ్స్ ఎడిటర్, అమ్మ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాపట్ల సుధీర్, మొవ్వ ఫణీంద్ర ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ముదినేపల్లి, గుడివాడలోని శాంతి వృద్ధాశ్రమం, రైల్వే స్టేషన్, అనాధలు, వృద్ధులకు, ప్రభుత్వ హాస్పటల్లో సుమారు 200 మందికి పండ్లు పంపిణీ చేశారు.

## విద్యార్థిని వైద్య ఖర్చులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - భీమడోలు

వైద్య చికిత్స కోసం దాతల సహకారం కోరిన పొలసానిపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని మామిడి జ్ఞానేశ్వరిని ఆదుకునేందుకు దాతలు ఆసక్తి కనపరుస్తున్నారు. జ్ఞానేశ్వరికి లివర్ సంబంధిత చికిత్స కోసం రూ.40 లక్షలు అవసరమవుతాయని విజయవాడకు చెందిన ఒక వైద్యశాల వారు తెలిపారు. ఆర్థిక స్తోమత లేని జ్ఞానేశ్వరి కుటుంబీకులు దాతల సహకారాన్ని కోరారు. దీనిపై స్పందించిన భీమడోలు మానవత యూనిట్ రూ.5,500 నగదును గురువారం జ్ఞానేశ్వరి కుటుంబ సభ్యులకు పొలసానిపల్లిలో అందించారు.

## ఘనంగా రామచంద్రరావు జయంతి

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం మాజీ సర్పంచి గుణ్ణం రామచంద్రరావు జయంతి సందర్భంగా గురువారం పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన కుమారుడు గుణ్ణం సురేష్ యూత్ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో సెక్రటరీ జవ్వాది నాగేశ్వరరావు సమక్షంలో మొక్కలు నాటారు. పంచాయతీ ఉద్యోగులు, పారిశుధ్య కార్మికుల మధ్య కేకు కోశారు. అనంతరం చేబ్రోలులో అనాధ శరణాలయంలో చిన్నారులకు భోజనాలు, స్వీట్లు అందించారు. ఎస్‌సి పేటలో ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నల్లా ఆనంద్, గంటా యువరాజ్, గురువెల్లి రాజారావు అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో 45 రోజుల కంప్యూటర్ సర్టిఫికెట్ కోర్సును ఉచితంగా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ టికె.విశ్వేశ్వరరావు తెలిపారు. కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లోని నిరుద్యోగులైన యువతీ యువకులకు ఈ సర్టిఫికెట్ కోర్సులో చేరవచ్చన్నారు. రిజిస్ట్రేషన్ కోసం కళాశాలలో ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు రూ.100, బయట విద్యార్థులు రూ.200 రిజిస్ట్రేషన్ చేసుకోవాలని 45 రోజులపాటు బేసిక్ కంప్యూటర్స్, ఎంఎస్ ఆఫీస్, ఎక్సెల్, పవర్ పాయింట్ ఈమెయిల్, పిపిటి తదితర సబ్జెక్టులను విద్యార్థులకు నేర్పించి, కోర్సు పూర్తయిన తర్వాత పరీక్ష నిర్వహించి సర్టిఫికెట్ ఇస్తామని తెలిపారు. ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకొని కంప్యూటర్ శిక్షణ పొందాలన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు వివరాలకు కళాశాలకు నేరుగా గాని లేదా సొంబాబు 9866355120 సంప్రదించాలని తెలిపారు.

## విద్యార్థులు విజయమే ధ్యేయంగా ముందుకెళ్లాలి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

విద్యార్థులు ప్రతి అంశంలో విజయమే ధ్యేయం ముందుకు సాగాలని దక్షిణ కొరియా సంస్థ ప్రతినిధులు జాంగ్, పార్క్, జూన్, యూత్ ఎంపవర్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షురాలు సౌమ్య అన్నారు. పట్టణంలోని రోటరీ ఆడిటోరియంలో నూజివీడు రోటరీ క్లబ్ మ్యాంగో టౌన్ వారి ఆధ్వర్యంలో గురువారం మైండ్ ఎడ్యుకేషన్ అంశంపై యూత్ ఎంపవర్‌మెంట్ సెంటర్ వారు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఫోన్లు, కంప్యూటర్లలో ఆటలు మానాలన్నారు. మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు దోనేపూడి నరేంద్ర కుమార్, కార్యదర్శి కె.సత్యనారాయణ, సభ్యులు యార్లగడ్డ రాజగోపాల్, ఎం.శ్రీనివాస్, పిసిహెచ్.వెంకటేశ్వరరావు, సాయి భాస్కర్, శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి రవిబాబు పాల్గొన్నారు.

## రోటరీ ఆధ్వర్యంలో గర్భిణులకు, బాలింతలకు అన్నదానం

ప్రజాశక్తి - జంగారెడ్డిగూడెం టౌన్

ముంపు గ్రామాల గర్భిణులు, బాలింతలకు రోటరీ నిర్వహిస్తున్న అన్నదానం దాతల సహకారంతో ఏడు రోజులుగా కొనసాగుతోందని రోటరీ అధ్యక్షులు ఊడా రాంగోపాల్ (గోపీ) తెలిపారు. కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో ముంపునకు గురైన గ్రామాల్లోని గర్భిణులు, బాలింతలు, బిడ్డలకు అంటువ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తగా వైద్యుల పర్యవేక్షణ, సురక్షిత సదుపాయాల కల్పనలో భాగంగా 42 మందిని ప్రభుత్వం జంగారెడ్డిగూడెం పట్టణంలోని శ్రీమొగళ్లపు నర్సయ్య మెమోరియల్ ప్రభుత్వ వైద్యశాలలో చేర్చి వైద్యసేవలు అందిస్తోంది. ఈ క్రమంలో వారికి రాత్రి పూట భోజనం అందించే భాధ్యతను రోటరీ జంగారెడ్డిగూడెం అధ్యక్షులుగా భాధ్యతలు చేపట్టిన ఊడా రాంగోపాల్ (గోపీ) సారథ్యంలో కార్యదర్శి బవిరిశెట్టి హనుమాన్ తిలక్‌తో కూడిన రోటరీ కార్యవర్గం గత ఏడు రోజులుగా కొనసాగిస్తోంది. ఆరో రోజు మంగళవారం ప్రముఖ వ్యాపారవేత్త, రోటరీ పూర్వ అధ్యక్షులు టివిబిఎవి రామతారకం, బుధవారం అసిస్టెంట్ గవర్నర్ దాకారపు కృష్ణ చొరవతో తపస్ విద్యాసంస్థ వితరణతో ఆహారం అందించారు.

## పలుచోట్ల తల్లిపాల వారోత్సవాలు

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

మండలంలోని కామయ్యపాలెం సెక్టార్ పరిధిలోని ములగలంపల్లి గ్రామంలో గురువారం తల్లి పాల వారోత్సవాలను నిర్వహించినట్లు ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కె.వెంకాయమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఆరు నెలల వరకు తల్లి పాలను ఇవ్వడం ద్వారా తల్లి బిడ్డకు శ్రేయస్కరమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఎస్.జ్యోతిలక్ష్మి, సిహెచ్.నాగదుర్గ, కుమారి పాల్గొన్నారు.

**నూజివీడు టౌన్ :** నూజివీడు ప్రభుత్వ ఏరియా హాస్పిటల్, గిఫ్ఫర్డ్ మెమోరియల్ హాస్పిటల్‌లో తల్లిపాల వారోత్సవాలను ఏలూరు జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవిఎల్.పద్మావతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం బాలింతలకు పాలు, పండ్లు అందించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు సిడిపిఒ ఎస్‌వై.నూరానీ, మోడల్ ఆఫీసర్ రాజశేఖర్, ఎసిడిపిఒ నాగేశ్వరి పాల్గొన్నారు.

**కలిదిండి :** మండలంలోని ఆరుతెగలపాడు అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతను సూపర్‌వైజర్ కరుణ వివరించారు. బిడ్డ పుట్టిన వెంటనే తల్లి పాలు మాత్రమే తాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 'ఎస్‌సి వర్గీకరణతో సామాజిక న్యాయం'

ప్రజాశక్తి - టి.నరసాపురం

రిజర్వేషన్ వర్గీకరణ ద్వారా అంతర్గత ప్రజాస్వామ్యంతో పాటు సామాజిక న్యాయం సాధ్యమని బంజారా బజరంగీ సంఘ జిల్లా నాయకులు భూక్యా నాగరాజు నాయక్ అన్నారు. విద్యాసంస్థల్లో ప్రవేశాలు, ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్‌టిలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉప వర్గీకరణ చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టంచేస్తూ, చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఇచ్చిన చారిత్రక తీర్పును బంజారా బజరంగీ భేరి స్వాగతిస్తోందని గురువారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ఎస్‌టి రిజర్వేషన్ కోటాను జనాభా ప్రాతిపదికన పెంచడంతో పాటు, హేతుబద్ధం గా, వర్గీకరించడం వల్ల సామాజిక తరగతుల మధ్య అంతర్గత ప్రజాస్వామ్యం, సామాజిక న్యాయం ఏర్పడుతుందన్నారు. వర్గీకరణ వల్ల వెనుకబడిన వర్గాల్లో అట్టడుగున ఉన్న వారికి లబ్ధి చేకూరుతుందన్నారు. రిజర్వేషన్ వర్గీకరణను విద్య, ఉద్యోగాలతో పాటు రాజకీయ రంగంలో పదవులకు కూడా విస్తరింపజేయాలని బంజారా బజరంగీ భేరి ప్రభుత్వాన్ని కోరారు.

**చాట్రాయి :** ఎస్‌సి వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని ఎంఆర్‌పిఎస్ మండలాధ్యక్షుడు ములుగు మాటి రవిరాం అన్నారు. ఎంఆర్‌పిఎస్ మండల నాయకులు గురువారం చాట్రాయి సెంటర్‌లో ఎంఆర్‌పిఎస్ జాతీయ అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

**ఆగిరిపల్లి:** ఎస్‌సి,ఎస్‌టి రిజర్వేషన్ల వర్గీకరణపై రాష్ట్రాలకు అధికారాలు కల్పిస్తూ చీఫ్ జస్టిస్ చంద్రచూడ్ నేతృత్వంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పు హర్షణీయమని ఎంఆర్‌పిఎస్ ఆగిరిపల్లి నాయకులు బట్టుమర్తి రవీంద్ర అన్నారు. ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఎం.శ్రావణ్‌కుమార్, డెన్నీరాజు, కె.రాంబాబు, కె.బాబూరావు పాల్గొన్నారు.

**చింతలపూడి :** మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి చేసిన త్యాగాల ఫలితమే సుప్రీంకోర్టు ఎస్‌సి వర్గీకరణ న్యాయమే అని చారిత్రాత్మక తీర్పు ఇవ్వడమని ఎంఆర్‌పిఎస్ చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ ముదగండ్ల ముత్తేశ్వరరావు తెలిపారు. ఈ వర్గీకరణతో మాదిగ జాతి యావత్తు హర్షం వ్యక్తం చేస్తుందన్నారు. పట్టణంలో ఫైర్‌స్టేషన్ వద్ద ఎంఆర్‌పిఎస్ నాయకులు సంబరాలు చేశారు. బిఆర్.అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

**ముసునూరు :** ఎస్‌సి వర్గీకరణకు కట్టుబడి ఉన్న చంద్రబాబుకు ప్రత్యేక ధన్యవాదాలు అని తెలుగు యువత నూజివీడు నియోజకవర్గ కార్యదర్శి కొండేటి ఉదయ్ కి రణ్ మాదిగ అ న్నారు. ము సు నూరు గ్రా మం లోని మాది గ సెం టర్ వద్ద గురువారం ఆ యన మా ట్లా డా రు.

### టెండరు నోటీసు

ఆర్.ఓ.సి. నెం. 1684/14/2024/ఇ1 తేది.31-07-2024

తణుకు పురపాలక సంఘ పరిధిలో ఈ దిగువ తెల్పిన పనులకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు పిలువబడుచున్నవి.

| | | | ఇ.సి.వి. (రూ. లక్షలలో) |
|---|---|---|---|
| 1. | డ్రయిను పనులు | 3 నెం.లు | 12.36 |
| 2. | ఎలక్ట్రికల్ పనులు | 1 నెం. | 12.16 |
| 3. | వాటర్ సప్లయి పనులు | 2 నెం.లు | 7.31 |
| 4. | ఇతరములు | 1 నెం. | 8.46 |

సంబంధిత వివరములకు www.apeprocurement.gov.in వెబ్ సైటు నందు ది. 01-08-2024వ తేదీ నుండి చూడవచ్చును.

సం/- **కమిషనరు**
తణుకు పురపాలక సంఘం

### మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

**O.S. No. 66/2005**

*Between:*

శ్రీ కొవ్వూరి వీర్రెడ్డి -వాది

AND

శ్రీమతి మండ్రు సరోజినీ వగైరాలు -ప్రతివాదులు

To:

10) మండ్రు అపర్ణ, తండ్రి: (లేటు) మండ్రు ఆహోరన్ (Mandru Ahoran), వయస్సు 31 సం11లు, స్త్రీ, C/o. మండ్రు మంగమ్మ, జి.పంగిడిగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా.

11) మండ్రు ప్రవల్లిక, తండ్రి: (లేటు) మండ్రు ఆహోరన్ (Mandru Ahoran), వయస్సు 31 సం11లు, స్త్రీ, C/o. మండ్రు మంగమ్మ, జి.పంగిడిగూడెం, జంగారెడ్డిగూడెం, ఏలూరు జిల్లా.

*-10, 11 ప్రతివాదులు*

పై నెంబరు దావాలో 10, 11 ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 12-8-2024 సం11రం తేదీ ఉదయం 10.30 ని11లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై దావాలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు దావాను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొవ్వూరు **దుగ్గిరాల తాతారావు**
01-8-2024 అడ్వకేట్, కొవ్వూరు

## రజక సంఘం నూతన బోర్డు ఏర్పాటు

ప్రజాశక్తి - ద్వారకాతిరుమల

ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర రజక సంఘం సమావేశం రజకులు చెరువు వద్ద ఉన్న విశ్రాంతి భవనం వద్ద గురువారం నిర్వహించారు. ఈ సమావేశంలో రజకులు నూతనంగా ఏడుగురు సభ్యులతో బోర్డు ఏర్పాటు చేశారు. ప్రెసిడెంట్‌గా తొంటపాక భగవన్నారాయణ, వైస్ ప్రెసిడెంట్‌గా యండమూరి శ్రీనుబాబు, కోశాధికారిగా గరిసేపల్లి రాజేష్, సభ్యులుగా చెన్నూరి శ్రీనివాస్, అంతర్వేది చిట్టిబాబు, యండమూరి సత్యనారాయణ, యండమూరి శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

## 'సలహా సంఘాలను పునరుద్ధరించాలి'

ప్రజాశక్తి - కామవరపుకోట

మండల స్థాయిలో అఖిల పక్షాలతో కూడిన సలహా సంఘాలను పునరుద్ధరించాలని సిపిఐ కామవరపుకోట మండల కార్యదర్శి టివిఎస్.రాజు కోరారు. గతంలో కాంగ్రెస్, టిడిపి అధికారంలో ఉన్న కాలంలో ప్రభుత్వాలు అమలు చేస్తున్న రేషన్ కార్డులు, సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, భూ పంపిణీ ఇళ్ల స్థలాల పంపిణీలో లబ్ధిదారులు ఎంపిక కోసం అఖిలపక్ష సమావేశపరిచి అర్హులైన పేదలందరికీ సమన్యాయం చేసేవిధంగా అఖిలపక్షంలో చర్చించి నిర్ణయం తీసుకోవడం ద్వారా సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటులో ఉండేవన్నారు. జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో అఖిల పక్షాలను పక్కనపెట్టి ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని సంక్షేమ పథకాలు ఇళ్ల స్థలాలు పేదలకు పంచడంలో తీవ్ర నిర్లక్ష్యం వహించారన్నారు. టిడిపి కూటమి హయాంలో మండల స్థాయిలో కమిటీలను పునరుద్ధరించాలని కోరారు.

## దోమల నివారణ మందు పిచికారీ

ప్రజాశక్తి - ఏలూరు

జులై నెల నుంచి ఈ నెల 31వ తేదీ వరకు స్టాప్ డయేరియా క్యాంపెయిన్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు ఎంఎల్‌ఎ బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ఆదేశాల మేరకు సీజనల్ వ్యాధులు రాకుండా మలేరియా విభాగం వారితో 25వ డివిజన్‌లోని శనివారపుపేట, ఇందిరమ్మ కాలనీ, దేవాంగులపేట, ముస్లింపేట, తదితర ప్రాంతాల్లో దోమల లార్వా నిర్మూలనకు పిచికారీ, మురుగు కాలువ కల్వర్టు కింద ఫాగింగ్, ఖాళీ స్థలాల్లో ఉన్న నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేసినట్లు మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మాలతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంజిత్‌కుమార్, లవరాజు, కుటుంబరావు, మలేరియా ఇన్‌స్పెక్టర్ దత్తి వేణుగోపాల్ స్వామి, మలేరియా సూపర్‌వైజర్ డి.దుర్గారావు పాల్గొన్నారు.

### మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు

**I.A. No. 612/2022**
**O.S. No. 8/2007**

*Between:*

1. శ్రీ కొడవటి చిన సత్యనారాయణ (డైడ్)
2. శ్రీ కొడవటి వెంకట రత్నమ్మ & వగైరా

-పిటీషనర్లు/ వాదులు

మరియు

1. శ్రీ గంటా శ్రీ హరినాధరావు & వగైరా

-రెస్పాండెంట్లు/ ప్రతివాద్లు

టు:

12) వెత్సా లిఖిత, D/o. లేటు గణపతిరావు, నివాసం: కొయ్యలగూడెం గ్రామం, కొయ్యలగూడెం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

13) వెత్సా మాధురి, D/o. లేటు గణపతిరావు, నివాసం: కొయ్యలగూడెం గ్రామం, కొయ్యల గూడెం మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా.

*-12, 13 రెస్పాండెంట్లు*

పై నెంబరు పిటిషన్‌లో 12, 13 రెస్పాండెంట్లు/ ప్రతివాదులు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 09-8-2024 సం11రం తేదీ ఉదయం 10.30 ని11లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

కొవ్వూరు **దుగ్గిరాల తాతారావు**
01-8-2024 అడ్వకేట్, కొవ్వూరు

### పాస్‌పోర్ట్ పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు మండలం మండపాక శివారు, యర్రనీళ్లగుంట గ్రామానికి చెందిన కడలి మహేష్ పాస్‌పోర్ట్ నెం. **Y5208417** ను తీసుకొని జిరాక్స్ నిమిత్తం తణుకు టౌన్‌కు వస్తుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికిన వారు క్రింది అడ్రస్‌కు అందజేయగలరు.

**అడ్రస్: కడలి మహేష్**
**S/o. శ్రీను, డోర్ నెంబర్: 8-59/1**
**యర్రనీళ్లగుంట, మండపాక రూరల్**
**తణుకు మండలం, పశ్చిమగోదావరి జిల్లా**
**పిన్-534225**
**ఫోన్ నెం..9640290188**

**NOTICE**
**IN THE COURT OF THE ADDL.CIVIL JUDGE( SENIOR DIVISION):: NARASARAOPET**
**I.P. No. 22/2022**

Between:
Naidu Bhadraiah.....Petitioner
And
Devendrappa & others .... Respondents

**To,**
**R-9:** Bachini Subbayamma, W/o.Subba Rao, Rio. D.No.4-73, Pothavaram Village and Nallajerla Mandal, West Godavari Dt.,

పైనెంబరు IP లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచు పిటీషన్ దాఖలు చేసిన పిటీషనులో 9వ రెస్పాండెంటు అయిన మీకు నోటీసు నిమిత్తం ది.29-08-2024 వాయిదా వేసినారు. కావున ఆరోజున ఉ.గం. 10-30 ని.లకు పైకోర్టు వారి ఎదుట మీరు స్వయంగాగాని, మీతరపు వకీలు గారి ద్వారాగాని హాజరై మీకుగల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో కోర్టువారిచే మీపరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది: 29-08-2024

**L. Sri Harsha,**
**B. Siva Rama Krishna Reddy,**
**M. Harish Kumar,**
**K. Pratap Kumar**
**Advocates for Petitioner,**
**D.No. 9-3-10, Railpet, Guntur.**
**Cell.9885839333.**